TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 45 | గురువారం 11 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..

# చరిత్రలో నిలిచే రోజు

- ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు
- ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2 లో..

భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు.



## భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది,

2

## మీనాక్షి నామినేషన్ తిరస్కరణ..

# సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..



2

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది. నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెం డింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది



2

## రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## నెహ్రూ రికార్డును అధిగమించిన

# మోదీ.. ప్రధానిగా సరికొత్త చరిత్ర

భారత రాజకీయాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును బద్దలు కొట్టారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కువ కాలం ప్రధానిగా కొనసాగిన జవహర్‌లాల్ నెహ్రూ రికార్డును నరేంద్ర మోదీ బ్రేక్ చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం భారతదేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందిస్తున్న రికార్డు మోదీ పేరిట లిఖించబడిందని ఆయన కొనియాడారు.

2





## మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనా మా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు.

2

## ప్రజాసేవ అనేది సుపరిపాలనకు

# పెద్ద పరీక్ష



- అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు
- ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన
- ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..
- మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం

వివరాలు 2 లో..

భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు.

## కో-లివింగ్ హాస్టల్స్‌పై కమిటీ వేయాలి: ప్రభుత్వ సలహాదారు వీహెచ్



ప్రస్తుత సమాజంలో యువతీ యువకులు కలిసి ఉండే 'కో లివింగ్ హాస్టల్స్' సంస్కృతిపై సర్వత్రా చర్చ నడుస్తున్న వేళ.. ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ హాస్టల్స్ నిర్వహణ తీరు, అక్కడ అసలు ఏం జరుగుతోంది, యువత ఏ విధంగా ప్రభావితమవుతోంది అనే అంశాలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

వార్త 2లో

## పీసా చట్టం.. ఆదివాసీల నిర్ణయాధికారానికి

# రక్షణ కవచం

2



పీసా చట్టం ఆదివాసీల స్వాభిమానానికి ప్రతీక అని మంత్రి సీతక్క అన్నారు. గ్రామసభలను బలోపేతం చేసి గిరిజన హక్కులను కాపాడాలన్నారు. ఈరోజు( బుధవారం) రాజేంద్రనగర్‌లో పీసా చట్టం అమలుపై రెండు రోజుల రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభించి... ప్రసంగించారు.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలు ఇప్పట్లో లేనట్టేనా.. మస్క్ బృందం స్పందన ఏంటంటే..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఎలాన్ మస్క్‌కు చెందిన శాటిలైట్ ఇంటర్నెట్ సంస్థ స్టార్‌లింక్ భారత్‌లోకి ప్రవేశించేందుకు ఎప్పట్నుంచో ప్రయత్నిస్తోంది. అయితే స్టార్‌లింక్‌కు తుది అనుమతుల ప్రక్రియను కేంద్రం తాత్కాలికంగా నిలిపివేసినట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పరిధిలోని భద్రతా సంస్థలు స్టార్‌లింక్‌కు అవసరమైన చివరి క్లియరెన్స్ ఇవ్వకుండా నిలిపివేశాయని తెలుస్తోంది, .ఇరాన్‌లో అధికారిక లైసెన్స్ లేకపోయినా, అక్కడ జరిగిన ఘర్షణల్లో స్టార్‌లింక్ టెర్మినల్స్‌ను ఉపయోగించారనే నివేదికలు భారత అధికారుల్లో ఆందోళనకు కారణమైనట్లు తెలుస్తోంది. స్టార్‌లింక్ ఇప్పటికే భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించేందుకు అవసరమైన కొన్ని అనుమతులు పొందినప్పటికీ, వాణిజ్య సేవలు ప్రారంభించడానికి ఇంకా తుది భద్రతా ఆమోదం లభించలేదు. ఇప్పుడు ఆ ప్రక్రియ నిలిచిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. అయితే ఆ వార్తలు పూర్తిగా అవాస్తవాలని స్టార్‌లింక్ కొట్టిపడేసింది.భారత ప్రభుత్వంతో జరుగుతున్న చర్చలు సానుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉన్నాయని కంపెనీ పేర్కొంది.ారత మార్కెట్లో ప్రవేశించేందుకు అవసరమైన అనుమతుల ప్రక్రియ కొనసాగుతోందని వెల్లడించింది. 'నిరాధార కథనాలకు పూర్తి విరుద్ధంగా భారత ప్రభుత్వంతో వేగంగా చర్చల ప్రక్రియ కొనసాగుతోంది. మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చింది. సేవలు అందించేందుకు అవసరమైన అన్ని నియంత్రణ, సమ్మతి ప్రక్రియల విషయంలో ప్రభుత్వంతో పారదర్శకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాం' అని స్టార్‌లింక్ బిజినెస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ లారెన్ డ్రేయర్ ఎక్స్ వేదికగా స్పష్టం చేశారు.

# మమతకు షాక్.. టీఎంసీకి మరో ఎంపీ రాజీనామా..

పశ్చిమబెంగాల్ అన్వేషనేత్రం ప్రతినిధి

మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుష్మితా దేవ్ తాజాగా రాజీనామా చేశారు. ఈ వారంలో టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ రెండో ఎంపీగా సుష్మిత నిలిచారు. ఇప్పటికే పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేల తిరుగుబాటుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న టీఎంసీకి ఇది మరో పెద్ద ఎదురుదెబ్బసుష్మితా దేవ్ 2021లో కాంగ్రెస్‌ను వీడి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పార్టీ తరఫున రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఇటీవలి కాలం వరకు మమతకు ఆత్మీయురాలిగా మెలిగారు. హఠాత్తుగా పార్టీకి రాజీనామా చేశారు. టీఎంసీకి చెందిన కొందరు తిరుగుబాటు ఎంపీలు ప్రత్యేక పార్లమెంటరీ బ్లాక్ ఏర్పాటు చేసి ఎన్డీయేకు మద్దతు ఇవ్వనున్నట్టు ఇప్పటికే ప్రకటించారు. ఈ పరిణామాల మధ్య సుష్మితా దేవ్ రాజీనామా ప్రాధాన్యం సంతరించుకుంది.ఇటీవలి కాలంలో పార్టీకి చెందిన పలువురు నేతలు మమతా బెనర్జీ నాయకత్వంపై బహిరంగ విమర్శలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలవడంతో చాలా మంది నేతలు పార్టీని వీడుతున్నారు. సోమవారం నాడు, సీనియర్ తృణమూల్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా ప్రకటించారు.

# మీనాక్షి నామినేషన్ తిరస్కరణ.. సీఈసీని ఆశ్రయించిన కాంగ్రెస్ నేతలు..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాజ్యసభ ఎన్నికలకు ముందు తగిలిన ఎదురుదెబ్బపై పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించుకుంది. మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను ఎన్నికల అధికారులు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం ప్రధాన ఎన్నికల కమిషనర్ (జజుజ)ను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేసింది.నామినేషన్ దాఖలు సమయంలో తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఒక కేసుకు సంబంధించిన వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదని బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని పరిశీలించిన రిటర్నింగ్ అధికారి నామినేషన్‌ను తిరస్కరించారు. ఈ నిర్ణయంపై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్య అని ఆరోపించింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు ఎన్నికల సంఘం కార్యాలయానికి చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై న్యాయపరంగా పోరాడేందుకు సిద్ధమవుతున్నట్టు కాంగ్రెస్ పార్టీ పేర్కొంది.

# రాహుల్ గాంధీని కలిసిన అభిషేక్ బెనర్జీ

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ బుధవారంనాడు న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ని కలిశారు. టీఎంసీలో నెలకొన్న రాజకీయ సంక్షోభం, ఎంపీల రాజీనామాల పర్వం కొనసాగుతున్న నేపథ్యంలో రాహుల్‌ను అభిషేక్ బెనర్జీ కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనికి ఒక రోజు ముందు కాంగ్రెస్ పార్లమెంటరీ చీఫ్ సోనియాగాంధీని ఆమె నివాసంలో టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కలుసుకున్నారు. అందుకు కొనసాగింపుగానే అభిషేక్ బెనర్జీ రాహుల్‌ను కలుసుకున్నట్టు చెబుతున్నారు.

## వేగంగా మారుతున్న సమీకరణలు

టీఎంసీలో చెలరేగిన తుపాను బుధవారంనాడు కూడా కొనసాగింది. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సుస్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆ వెంటనే అస్సాం ముఖ్యమంత్రి హింత బిశ్వశర్మను ఢిల్లీలో కలుసుకున్నారు. దీంతో ఆమె బీజేపీలో చేరే అవకాశం ఉందనే ఊహాగానాలు నెలకొన్నాయి. దీనికి ముందు ఈనెల 8న టీఎంసీ రాజ్యసభ ఎంపీ సుఖేందు శేఖర్ రాయ్ రాజీనామా చేశారు. సుమారు 20 మంది లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటు చేయడంతో టీఎంసీలో చీలిక అనివార్యం కానుందనే ఊహాగానాల మధ్య రాజ్యసభ ఎంపీల రాజీనామా పర్వం కొనసాగుతుండటం ఆ పార్టీని ఆందోళనకు గురిచేస్తోంది. ఇండియా కూటమి ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైన సమయంలోనే టీఎంసీ లోక్‌సభ ఎంపీల తిరుగుబాటు సంచలనమైంది. ఈ పరిణామాల నేపథ్యంలో టీఎంసీ అగ్రనేతలు వరుసగా కాంగ్రెస్ కేంద్ర నాయకత్వాన్ని కలుస్తున్నారు. అభిషేక్ బెనర్జీ, రాహుల్ సమావేశంలో ప్రధానంగా ఇండియా కూటమిలో సమన్వయం, టీఎంసీలో తిరుగుబాట్లు, పునరుద్ధరణ చర్యలపై చర్చించినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యేల ఫోర్జరీ సంతకాల కేసులో ఈడీ సోదాల నేపథ్యంలో అభిషేక్ బెనర్జీని అరెస్టు చేసే అవకాశాలు కూడా ఉన్నాయనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి.



# భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం..చరిత్రలో నిలిచే రోజు

**ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు**

**ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

హైదరాబాద్, సమాచార యోగి ప్రతినిధి



భారత్ ఫ్యూచర్ సిటీ కల సాకారం.. చరిత్రలో నిలిచే రోజు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు(బుధవారం) ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ప్రారంభంకానుంది. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ.. ప్రపంచ స్థాయి నగర నిర్మాణానికి తొలి అడుగు పడనుందన్నారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రధాన కార్యాలయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. కేవలం 6 నెలల్లోనే రికార్డు సమయంలో భవనం పూర్తైందన్నారు. ఆధునిక భారత్‌కు నూతన నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీ ఉండనుందని సీఎం తెలిపారు. ప్రపంచంలోనే గొప్ప నగరాల్లో ఒకటిగా తీర్చిదిద్దడమే లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రణాళిక, సాంకేతికత, సుస్థిర అభివృద్ధికి ప్రతీకగా ఫ్యూచర్ సిటీ మారబోతోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్మెం ట్ అథారిటీ కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించనున్నారు. రూ.20 కోట్లతో 15 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఖీజణూ భవన నిర్మాణం జరిగింది. ప్రారంభానికి ముందే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి నెట్ జీరో భవనంగా గుర్తింపు పొందిన విషయం తెలిసిందే.

# ప్రజాసేవ అనేది సుపరిపాలనకు పెద్ద పరీక్ష

**అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారు**

**ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన**

**ప్రధాని పదవిలో చరిత్ర సృష్టించిన మోదీ..**

**మంత్రివర్గం స్టాండింగ్ ఒవేషన్, తీర్మానం**

న్యూఢిల్లీ: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత ప్రధానిగా సుదీర్ఘకాలం పాటు పదవిలో కొనసాగుతూ చరిత్ర సృష్టించినందుకు నరేంద్ర మోదీ ని అభినందిస్తూ కేంద్ర మంత్రివర్గం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. బుధవారంనాడిక్కడ జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ప్రధానమంత్రిని అభినందిస్తూ మంత్రులంతా లేచి నిలబడి చప్పట్లతో 'స్టాండింగ్ ఒవేషన్' ఇచ్చారు. ప్రధానమంత్రి 4,399 రోజుల సుదీర్ఘ పాలన అభినందనీయమని కొనియాడారు. తొలి సార్వత్రిక ఎన్నికల తర్వాత అప్పటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 4,398 రోజులు పదవిలో కొనసాగారు. ఆ రికార్డును ప్రధానమంత్రి మోదీ నేటితో అధిగమించారు.



సుపరిపాలనే అది పెద్ద పరీక్ష

ప్రజాసేవ అనేది సుపరిపాలనకు అదిపెద్ద పరీక్ష అని ప్రధానమంత్రి మోదీ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వినయం, అంకితభావం, కర్తవ్య దీక్షతో అవిశ్రాంతంగా పనిచేసినప్పుడే ఎవరైనా ప్రజా విశ్వాసాన్ని చూరగొంటారని పేర్కొన్నారు. ప్రధానమంత్రిగా 12 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ, విదేశీ ప్రముఖులు పలువురు మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధానమంత్రి మోదీ 12 ఏళ్ల పాలనను మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ప్రశంసించారు. వలస పాలకుల హయాంలో ఏర్పడిన న్యూనతను సమర్థవంతంగా ప్రస్తుత ప్రభుత్వం అధిగమించిందంటూ అభినందించారు. కోట్లాది మంది ప్రజలు ప్రేమ, నమ్మకం, ప్రజాదరణతో సుదీర్ఘ పాలన అందించిన క్రెడిట్ ప్రధానమంత్రి మోదికి దక్కుతుందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశంసించారు. సాధికారక, అభ్యుదయం, అభివృద్ధి, స్వయం సమృద్ధి భారత్ నిర్మాణంలో మోదీ 4,399 రోజుల ప్రయాణం ఒక సువర్ణాధ్యాయమని అన్నారు. మోదీ 12 ఏళ్ల సుదీర్ఘ పాలన ముగించుకున్న విశిష్ట సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, మన్సుక్ మాండవీయ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ప్రత్యేక ప్రార్థనలు చేశారు.మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల నుంచి కూడా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం అభినందన సందేశం పంపారు. ప్రపంచ వేదికగా ఆర్థికంగా, సాంకేతికంగా, సైనికపరంగా ఎదుగుదలను సాధించడంలో భారతదేశ నాయకుల కృషిని ప్రశంసించారు. ప్రధానమంత్రి రాజకీయ ప్రయాణాన్ని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ శ్లాఘించారు. ఎన్నికైన ప్రధానిగా దేశానికి సుదీర్ఘకాలం సేవలందించిన నరేంద్ర మోదీని అభినందించారు. దశాబ్దాలుగా ఆయన అందిస్తున్న ప్రజాసేవ, నాయకత్వానికి ఇదొక నిదర్శనమని అన్నారు. మోదీకి 'ఆల్ ద బెస్ట్' చెప్పారు.






# ఘనా పారిశ్రామికాభివృద్ధికి 'తెలంగాణ' మార్గనిర్దేశం

**అక్కడ 'ఫార్మా హబ్' ఏర్పాటుకు పూర్తిస్థాయి సహకారం**

**రిపబ్లిక్ ఆఫ్ ఘనా ఉన్నత స్థాయి బృందం భేటీలో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి**

రిపబ్లిక్ ఆఫ్ ఘనా పారిశ్రామికాభివృద్ధికి మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అక్కడ ఏర్పాటు చేయనున్న 'ఫార్మా హబ్'కు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ దేశ ప్రెసిడెన్షియల్ అడ్వైజర్ ఆగస్టస్ ఒబువాడుం టానో నేతృత్వంలోని ఉన్నతస్థాయి బృందం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బుధవారం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా 'తెలంగాణ -- ఘనా' మధ్య ద్వైపాక్షిక





సంబంధాలను బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఘనా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 24 అవర్ ఎకానమీ అండ్ యాక్సలరేటెడ్ ఎక్స్ పోర్ట్ డెవలెప్ మెంట్ ప్రోగ్రాం, ఫార్మా హబ్ ఏర్పాటు తదితర అంశాలను ఆగస్టస్ ఒబువాడుం టానో వివరించారు. ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును విజ్ఞప్తి చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఆనతికాలంలోనే పారిశ్రామికరంగంలో తెలంగాణ అద్భుతమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్, ఏరోస్పేస్, ఫుడ్ ప్రాసెసింగ్, డిఫెన్స్, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ తదితర రంగాల్లో అంతర్జాతీయ కేంద్రంగా ఎదిగిందన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు అమలు చేస్తున్న 'ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీ'లను ఆయన వివరించారు. ఫార్మాస్యూటికల్ మ్యానుఫ్యాక్చరింగ్, రీసెర్చ్, వ్యాక్సీన్ల తయారీ, గ్లోబల్ సప్లై చైన్ నిర్వహణ, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణకున్న అంతర్జాతీయ నైపుణ్యాన్ని పంచుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఘనా ప్రతినిధులకు చెప్పారు.

ఘనా పారిశ్రామిక, ఆర్థిక పరివర్తనలో తెలంగాణ ఒక నమ్మకైన భాగస్వామిగా ఉంటుందని భరోసానిచ్చారు.



ఈరోజు మందమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎక్స్ వార్డ్ మెంబర్ చేవెళ్ల బాలయ్య బాబు వాటర్ వర్క్ అధికారి డీజీఎం సుప్రియ మేడం గారిని ట్రంక్ లైన్స్ సమస్యపై కలవడం జరిగింది ట్రంక్ లైన్ సమస్య చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉందని తక్షణమే పూర్తి చేయాలని ఇది రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర వరకు వచ్చిందని ఇక 500 మీటర్ల మాత్రమే పెండింగ్లో ఉందని అన్నారు వచ్చే వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని దయచేసి ఈ ట్రంక్ లైన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గుమ్మల భాను గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.





మానుకొండూర్ ఎమ్మెల్యే శ్రీ కవ్వంపల్లి సత్యనారాయణ గారి జన్మదినం సందర్భంగా, వేడుకకు హజరై శుభాకాంక్షలు తెలియజేసిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..

# నల్లగొండకు రూ.83 కోట్ల తాగునీటి ప్రాజెక్టు


## మంత్రి కోమటిరెడ్డి కృషితో పరిపాలన అనుమతులు

## ప్రతి ఇంటికీ ప్రతిరోజూ నాణ్యమైన తాగునీరు లక్ష్యం: మేయర్ చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి )**

నల్లగొండ పట్టణంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.83 కోట్ల వ్యయంతో నూతన నీటి శుద్ధి కేంద్రం, ఆధునిక మంచినీటి సరఫరా వ్యవస్థ ఏర్పాటుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఈ నిర్ణయంపై నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

టీయూఎఫ్ఐడీసీ నిధుల కింద రూ.83 కోట్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.ఆర్.టి. నెం.597 (తేదీ: 10-06-2026) ద్వారా ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు లభించినట్లు ఆమె వెల్లడించారు.



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Municipal Administration Department - Sanction of loan for an amount Rs.83.00 crores from TUFIDC to Nalgonda Municipal Corporation for taking up Water Supply Improvement Scheme(Phase-I) - Orders – Issued.

MUNICIPAL ADMINISTRATION (UBS) DEPARTMENT

G.O.Rt.No.597 Dated.10.06.2026
Read the following:

1. G.O.Rt.185 dt25.03.2017, of MA&UD (UBS) Department.
2. D.O. Lr.No.1969 (B)/M(R&B,C)/2026 dt:29.04.2026, of Hon'ble Minister for Roads and Buildings, Cinematography addressed to Hon'ble Chief Minister.
3. Lr.No. 260/TUFIDC/S1/General Comp /2026/5, Dt:01-06-2026, of VC&MD, TUFIDC
4. Lr.No. 2237/T2/Nalgonda WTP/2026-27 dt: 02.06.2026 of ENC(PH), Hyderabad.

ORDER:

In the circumstances reported by Vice Chairman and Managing Director, TUFIDC and Engineer – in – Chief (PH), Hyderabad in the references 3rd & 4th read above on the request of Hon'ble Minister for R&B, Cinematography vide reference 2nd read above and after careful examination, Government hereby accord administrative sanction for amount of Rs.83.00 crs for taking up Water Supply Improvement Scheme(Phase-I) in Nalgonda Municipal Corporation.

2. Government also accord permission to TUFIDC to sanction loan for an amount of Rs.83.00cr to Nalgonda Municipal Corporation for taking up Water Supply Improvement Scheme(Phase-I) duly entering into loan agreement with Nalgonda Municipal Corporation, as per terms and conditions fixed by TUFIDC.

3. The Vice Chairman and Managing Director, TUFIDC, Hyderabad shall take necessary action accordingly in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr.T.K.SREEDEVI
SECRETARY TO GOVERNMENT

To
The Vice Chairman and Managing Director, TUFIDC, Hyderabad.
The Engineer-in-Chief (Public Health), Hyderabad.
Copy to:
The Commissioner and Director of Municipal Administration, Hyderabad.
The OSD to Secretary to Government, MA Department.
Sf/sc

//FORWARDED:: BY ORDER//

ASSISTANT DIRECTOR

నల్లగొండ పట్టణ ప్రజలకు మెరుగైన తాగునీటి సదుపాయాలు కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయించారని మేయర్ పేర్కొన్నారు. పట్టణాభివృద్ధి, తాగునీటి సమస్యల పరిష్కారంపై మంత్రి నిరంతరం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఆమె కొనియాడారు.

పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని పట్టణంలో డైలీ వాటర్ సప్లై లక్ష్యంగా ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో ఉన్న 16 నీటి నిల్వ ట్యాంకులకు అదనంగా మరో 10 ట్యాంకులను నిర్మించడం ద్వారా ప్రస్తుతం మొత్తం 26 ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసినట్లు వివరించారు.

తాజాగా మంజూరైన రూ.83 కోట్ల ప్రాజెక్టు పూర్తయిన అనంతరం నీటి శుద్ధి, నిల్వ, పంపిణీ వ్యవస్థలు పూర్తిస్థాయిలో ఆధునీకీకరించబడతాయని తెలిపారు. దీంతో పట్టణ ప్రజలకు ప్రతిరోజూ మరింత నాణ్యమైన తాగునీరు అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.

నల్లగొండ పట్టణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు సహకరించిన ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి నగర ప్రజల తరఫున, నగర పాలక సంస్థ పాలకవర్గం తరపున మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

అదేవిధంగా డిప్యూటీ మేయర్ షేక్ అష్రఫ్ అలీ, కార్పొరేటర్లు, పాలకవర్గ సభ్యులు కూడా నల్లగొండకు రూ.83 కోట్ల తాగునీటి ప్రాజెక్టు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి, మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫ్లోరైడ్ సమస్యతో ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నల్లగొండ ప్రజలకు ఈ ప్రాజెక్టు వరంగా మారనుందని, పట్టణంలో సురక్షిత తాగునీటి సరఫరాకు ఇది కీలక మైలురాయిగా నిలవనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటు చోర్ , పార్టీ ఇప్పుడు సీటు చోరీ,కి పాల్పడటం అన్యాయం: నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు - ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు

హైదరాబాద్: ఇప్పటికే దేశంలో బీజేపీ ఓటు చోరీకి పాల్పడుతుండగా, ఇప్పుడు సీటు చోరీ చేయడం అక్షేపణీయమని ప్రభుత్వ విప్ ు నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం అన్నారు. ఈ అన్యాయంపై ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోందని తెలిపారు.నమ్మిన సిద్ధాంతం కోసం చివరివరకు నిలబడే నాయకురాలు మీనాక్షి నటరాజన్ గారి నామినేషన్ను తిరస్కరించడం అత్యంత బాధాకరమని అన్నారు.దేశ స్వతంత్ర సంస్థలను ఒక్కొక్కటిగా బలహీనపరుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నారనే భావన దేశ ప్రజల్లో పెరుగుతోందని, ఈ సంఘటన ద్వారా అది రుజువు కూడా అయ్యిందని పేర్కొన్నారు.ఒక సాధారణ మహిళ ప్రజాస్వామ్య పద్ధతిలో పోటీ చేస్తుంటే తట్టుకోలేక ఆమె నామినేషన్ను తిరస్కరించడం, మహిళల పట్ల బీజేపీ అసలు వైఖరిని బయటపెడుతోందని విమర్శించారు.అధికారానికి తలొగ్గే ఏక్నాథ్ షిండే లాంటి నాయకులను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగే ఇలాంటి ఎన్నికలో కూడా బీజేపీ రాజకీయాలు చేయడం దాని నీచ సంస్కృతికి ఉదాహరణ అని అన్నారు.ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ సంస్థలను కూడా కేంద్ర ప్రభుత్వ జేబు సంస్థలుగా మార్చడాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని




చెప్పారు.ఈ పరిస్థితుల్లో సామాన్య వ్యక్తికి ఎన్నికల్లో పోటీ చేసే హక్కు కూడా సురక్షితంగా లేదనే ఆందోళన దేశవ్యాప్తంగా కనిపిస్తోందని తెలిపారు.కేవలం నోటీసు ఆధారంగా ఎన్నికల సంఘం నామినేషన్ను తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని అభిప్రాయపడ్డారు.బీజేపీ వల్ల రాజ్యాంగానికి ప్రమాదం ఉందని రాహుల్ గాంధీ గారు పలుమార్లు పార్లమెంట్లో హెచ్చరించారని గుర్తుచేశారు.బీజేపీ అంటేనే మహిళా వ్యతిరేక పార్టీ అనే అభిప్రాయం ఈ సంఘటన ద్వారా దేశ మహిళల్లో బలపడుతోందని పేర్కొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయం






**నల్లగొండ టౌన్:-**

మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని నల్గొండ పట్టణంలోని శివాజీ నగర్కు చెందిన ఓ కుటుంబం కలిసి,తమ కుమారుడి వైద్య చికిత్స కోసం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించారు..వారి కుమారుడికి హైదరాబాద్లో లివర్ ట్రాన్స్ప్లాంట్ శస్త్రచికిత్స జరగగా,అందుకోసం సుమారు రూ.40 లక్షలు ఖర్చయ్యాయని,ప్రస్తుతం ప్రతి నెలా మందుల కోసం రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వ్యయం అవుతోందని తెలిపారు..ఈ నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ (జవీ=ఖీ) ద్వారా ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ,ఎల్ఓసీ (గూజ) సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురైందని మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు..వారి పరిస్థితిని సానుభూతితో విన్న మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు,ఆ కుటుంబాన్ని రేపు మధ్యాహ్నం 1 గంటకు హైదరాబాద్లో కలవాలని సూచించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి,సీఎంఆర్ఎఫ్ ద్వారా తక్షణ ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..అదేవిధంగా,ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి గారు,సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సీఎంఆర్ఎఫ్ సాయం కూడా త్వరితగతిన మంజూరు అయ్యేలా అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు..పేదలకు మెరుగైన వైద్యం అందించడం,కష్టకాలంలో వారికి అండగా నిలవడం ప్రజా ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు పేర్కొన్నారు..

# టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తూనే సామాజిక సేవలో చురుకైన పాత్ర

**నల్లగొండ,జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి):**




టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్న చింతల నిర్మలారెడ్డి రాజకీయ కార్యకలాపాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూనే పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.విద్య, ఆరోగ్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతున్నారు. అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించడంతో పాటు మహిళలకు అవగాహన సదస్సులు, నిరుపేద కుటుంబాలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్న ఆమె, మహిళలు విద్య, ఉపాధి, నాయకత్వ రంగాల్లో ముందుకు రావాల్సిన అవసరంపై అవగాహన కల్పిస్తున్నారు. మహిళల హక్కులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రజా సమస్యలపై స్పందిస్తూ వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగస్వామ్యం అవుతున్నారు.టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా సేవలందిస్తూనే విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, సామాజిక సంక్షేమ రంగాలకు సంబంధించిన కార్యక్రమాలను కొనసాగిస్తున్న చింతల నిర్మలారెడ్డి, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# బొద్దింకల సమర భేరి



పేరు వింటేనే ఏవగింపు, చూసినంతనే అసహ్యంతో ఒంటిని జలదరింపజేసే బొద్దింకలు కొన్ని రోజులుగా పత్రికల పతాక శీర్షికలకు ఎక్కుతున్నాయి. 'సమాజంలోని కొంతమంది బొద్దింకల్లా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారు. ఉద్యోగాలు లేని యువత సామాజిక మాధ్యమాలు, ఆర్‌టిఐ కార్యకర్తలుగా మారి వ్యవస్థపై దాడి చేస్తున్నారు' అంటూ కొన్ని రోజుల క్రితం ఒక కేసు విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భవానికి బాటలు వేశాయి. తన మాటలు యువతను ఉద్దేశించి కావని న్యాయమూర్తి వివరణ ఇచ్చినా అప్పటికే ఈ వ్యాఖ్యలపై యువతలో మిన్నంటిన ఆగ్రహావేశాలు సామాజిక మాధ్యమాల్లో ప్రతిఫలించాయి.

ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ పేరును అనుకరిస్తూ, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి తమను ఏ కీటకంతో పోల్చారో అదే కీటకం పేరిట వ్యంగ్యాత్మకంగా రూపొందించిన కాక్రోచ్ జనతా పార్టీ (సిజెపి) ఇప్పుడు సంచలనాలకు కేంద్ర బిందువుగా మారింది. ఈ పార్టీ కళ్లు తెరిచి పట్టుమని పదిరోజులైనా కాకముందే తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో రెండు కోట్ల మందికి పైగా ఫాలోవర్లను సంపాదించుకున్నదంటే ఆశ్చర్యమే. అధికార భారతీయ జనతా పార్టీకి సామాజిక మాధ్యమాల్లో గల ఆదరణ కంటే ఎన్నో రెట్లు ఎక్కువ ఆదరణను సిజెపి నాలుగైదు రోజుల్లోనే సొంతం చేసుకుంది. కొన్నేళ్లపాటు శ్రమిస్తేనేగాని ఒక రాజకీయ పార్టీ ప్రజాభిమానాన్ని చూరగొని నిలదొక్కుకోవడం కష్టసాధ్యమైన పరిస్థితుల్లో కళ్లు తెరిచీ తెరవకముందే ఇంతటి ఆదరణను కైవసం చేసుకోవడం ఒక అద్భుతం. మరొక విధంగా చెప్పాలంటే, యువతరంలో పెల్లుబుకుతున్న నిరాశా నిస్పృహలకు ఈ పరిణామాన్ని తార్కాణంగా చెప్పుకోవచ్చు. సామాజిక మాధ్యమాలను ఆసరా చేసుకుని యువతరం దేశ రాజకీయ స్థితిగతుల్నే సమూలంగా మార్చివేస్తున్న సంఘటనలు కొత్తేమీ కాదు. సామాజిక మాధ్యమాలను నిషేధించినందుకే యువతరం ఒక్కటై నేపాల్ లో ప్రభుత్వాన్ని కుప్పకూల్చిన సంఘటన మన కళ్లముందు కదలాడుతూనే ఉంది. బంగ్లాదేశ్ లోనూ హసీనా ప్రభుత్వాన్ని పడగొట్టడంలో యువతే కీలకపాత్ర పోషించిందన్న సంగతీ తెలిసిందే. ఈ నేపథ్యంలో అదే తరహాలో భారత్ లో కళ్లు తెరిచిన సిజెపి ఇతర రాజకీయ పార్టీల వెన్నులో వణుకు పుట్టిస్తోంది. సామాజిక మాధ్యమాలలో బలపడుతున్న సిజెపిని దెబ్బకొట్టాలన్న ఉద్దేశంతో కేంద్రం సిజెపి వెబ్‌సైట్‌ను, ఎక్స్ ఖాతాను స్తంభింపజేయడం దాని ఉలికిపాటుకు నిదర్శనం. నిరుద్యోగానికి సంకేతం ప్రభుత్వంలోని పెద్దలు కొందరు దీని వెనుక ఆమ్‌ఆద్మీ పార్టీ ఉందంటే, మరికొందరు పాకిస్తాన్ మద్దతు ఉందంటూ బురద జల్లే ప్రయత్నాలు ఇప్పటికే మొదలుపెట్టారు. కొన్ని రాజకీయ అవకాశవాద ప్రతిపక్షాలు సిజెపితో చేతులు కలిపేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నాయి. అవినీతి, నిరుద్యోగం, అసమానతలు వంటి సమాజంలో వేళ్లూనుకుపోయిన సమస్యలను రూపుమాపడంలో విఫలమవుతున్న పేరొందిన రాజకీయ పార్టీల పట్ల ప్రజలలో.. ముఖ్యంగా యువతలో నిరాశానిస్పృహలు అంతకంతకూ పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో.. నదిలో కొట్టుకుపోతున్న వ్యక్తికి చిన్న కట్టెపుల్ల దొరికినా దాన్ని అందిపుచ్చుకునే చందంగా యువతరం ఇప్పటికప్పుడు వెలుగులోకి వచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ వైపు చూడటంలో ఆశ్చర్యం ఏముంది? అయితే సామాజిక మాధ్యమాలలోంచి పుట్టుకొచ్చిన ఈ కొత్త పార్టీ ప్రబల రాజకీయ శక్తిగా ఎలా మారుతుందనేదే వెయ్యి డాలర్ల ప్రశ్న. ప్రస్తుతానికి రాజకీయ అనుభవం లేని, పాతికేళ్లలోపు యువతరమే ఈ పార్టీకి అండాదండ. పారదర్శక పాలన, ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం, యువతకు ఉపాధి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను ముందుకు తెస్తూ, ప్రజలే విధాన నిర్ణేతలనే నినాదాన్ని బలంగా ప్రజలలోకి తీసుకువస్తున్న సిజెపి, వాటిని అమలు చేసేందుకు పటుతరమైన కార్యాచరణ ప్రణాళికకు రూపకల్పన చేసి, ప్రజల ముందు ఉంచడం ముఖ్యం. ఉద్యమ రాజకీయాలనుంచి సంస్థాగత రాజకీయాలవైపు ప్రయాణం సవాళ్ళతో కూడుకున్నది. తన ఆవిర్భావ స్ఫూర్తిని కాపాడుకుంటూ ప్రజలతో నిరంతరం అనుబంధాన్ని కొనసాగించగలిగితే ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉంటుంది. లేనిపక్షంలో మఖలో పుట్టి పుబ్బలో మాడిపోయిన చందంగా కనుమరుగు కాకతప్పదు. 'సోమరులు, నిరుద్యోగుల గొంతుక' అనే ట్యాగ్ లైన్‌తో ప్రజల ముందుకు వచ్చిన సిజెపి ప్రతికూల పరిస్థితుల్లోనూ మనుగడ సాగించే లక్షణాలు కలిగిన బొద్దింకలాగే యువశక్తికి ప్రతీకగా, స్వచ్ఛమైన, పారదర్శకమైన రాజకీయాలు నడిపే పార్టీగా ఎదుగుతుందని ఆశిద్దాం.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు. రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు. వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

## ఉర్దూ మీడియం పాఠశాలకు శంకుస్థాపన చేసిన మంత్రి కోమటిరెడ్డి

**నల్లగొండ,జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ముస్లిం మైనార్టీలకు రిజర్వేషన్లతో పాటు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్కలో రూ.44 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాఠశాల నిర్మాణ పనులు గురువారం నుంచే ప్రారంభమవుతాయని, అవసరమైతే రూ.కోటి వరకు వెచ్చించి అత్యాధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. విద్య, వైద్య రంగాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఉర్దూను రెండో భాషగా గుర్తించారని, సచార్ కమిటీ






సిఫారసుల మేరకు ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. ప్రస్తుతం విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేస్తూనే నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. నల్గొండలోని ప్రతీక్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ విద్యతో పాటు కృత్రిమ మేధ (ఏఐ) శిక్షణ అందిస్తున్నామని, ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బొట్టుగూడ పాఠశాలలో చిన్న తరగతుల నుంచే ఏఐ శిక్షణ అందిస్తున్నామని, ఉర్దూ మీడియం పాఠశాలను కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ముస్లిం మైనార్టీల కోసం రూ.10 కోట్ల వ్యయంతో షాదీఖానా నిర్మించనున్నట్లు మంత్రి ప్రకటించారు. పేద ముస్లిం కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని, స్థలం అందుబాటులో ఉంటే ఇళ్ల నిర్మాణానికి సహకరిస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు తమ సమస్యలను కార్పొరేటర్ల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ, మంత్రి ఆదేశాల మేరకు పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు ఆఫీస్ ఖాన్, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్‌రావు, మౌలానా సిద్ధిఖీ, బషీర్, అక్బర్ ఖాన్, కార్పొరేటర్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిశీలన**

అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలెక్టరేట్ వెనుక భాగంలో నిర్మితమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు. మిగిలిన చిన్నచిన్న మరమ్మతులను వెంటనే పూర్తి చేసి జూలై నెలలో గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.





న్యాయవాదులని మరియు వారి కుటుంబ సభ్యులని దూషించడం, బెదిరించడం, దాడికి ప్రయత్నిస్తే తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ -2026 ప్రకారం కఠిన శిక్షలు విధించడం జరుగుతుంది ప్రొటెక్షన్ యాక్ట్ కేం ఇంటు ఫోర్స్ ఫ్రమ్ జూన్ 2026
7 సంవత్సరాల వరకు జైలు శిక్ష
చట్టం గురించి తెలుసుకోవడం మరియు పాటించడం మన అందరి భాధ్యత
ూఖ లీగల్ సెల్
తెలంగాణ ప్రొటెక్షన్ యాక్ట్ 2026
కట్టేబోయిన అనిల్ కుమార్
ూఖ ఫౌండేషన్
నాగార్జునసాగర్ నియోజకవర్గం


# కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు..




పాలకుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో అదనపు వసతుల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు, విద్యార్థినుల విద్యాభివృద్ధి మరియు మెరుగైన సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టిన ఈ పనులను అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కోసం రూ.38.10 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించినట్లు తెలిపారు. విద్యార్థినులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు..పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, తరగతి గదులు, వసతి సౌకర్యాలు మరియు ఇతర అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడాలని పేర్కొన్నారు.ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి ఉందని, విద్యార్థుల భవిష్యత్తు కోసం అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారి చేత కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల పనులకు శంకుస్థాపన..




కొడకండ్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) పాఠశాలలో విద్యార్థినుల కోసం చేపట్టనున్న అదనపు వసతుల నిర్మాణ పనులకు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి గారు శంకుస్థాపన చేశారు. విద్యార్థినుల విద్యాభివృద్ధి, మెరుగైన వసతి మరియు సౌకర్యాల కల్పన లక్ష్యంగా చేపట్టిన ఈ అభివృద్ధి పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మాట్లాడుతూ.. కేజీబీవీ పాఠశాలలో అదనపు వసతుల కోసం రూ.41.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల బాలికలకు కూడా నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు..పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు, అదనపు తరగతి గదులు, వసతి గదులు, తాగునీటి మరియు పారిశుధ్య సౌకర్యాలు వంటి అన్ని అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు



సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు మెరుగుపడితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థినులు ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మరింత పెరుగుతాయని పేర్కొన్నారు..విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన ప్రతి సౌకర్యాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, పార్టీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

# ధరల పెంపుతో ప్రజలపై భారం.. మోదీ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

## హామీలు అమలు చేయకుంటే రాష్ట్ర ప్రభుత్వానికీ ప్రజాగ్రహం తప్పదని హెచ్చరిక

**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వరుసగా పెంచుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని, ఈ ధరల పెంపునకు ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన ఇంధన ధరలను వెంటనే తగ్గించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గడియారం సెంటర్‌లో సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ధర్నాకు మద్దతు తెలిపారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా పాల్గొన్న కార్యకర్తలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరిగి సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో రవాణా నుంచి వ్యవసాయం వరకు అన్ని రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ధరలు పెంచే ఆలోచన లేదని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం, ఎన్నికలు ముగిసిన వెంటనే వరుసగా ధరలు పెంచడం ప్రజలను మోసం చేయడమేనని




విమర్శించారు. మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల దేశంలో సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, ధనికులు మరింత ధనికులుగా, పేదలు మరింత పేదలుగా మారుతున్నారని ఆరోపించారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై కూడా ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలులో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. రైతు భరోసాను రెండు ఎకరాలకు మాత్రమే పరిమితం చేయడం సరికాదని, సాగు చేస్తున్న ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ సమానంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వానికి ఎదురైన ప్రజా వ్యతిరేకతే ఈ ప్రభుత్వానికీ ఎదురయ్యే పరిస్థితులు తలెత్తకుండా హామీల అమలుపై దృష్టి సారించాలని హెచ్చరించారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎల్-1, ఎల్-2 పేర్లతో జాప్యం జరుగుతోందన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేసి నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంకేతిక కారణాలతో రుణమాఫీ నుంచి మినహాయింపుకు గురైన రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. ధర్నాలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్‌రెడ్డి, లోడంగి శ్రవణ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, బొల్గూరి నర్సింహా, బంటు వెంకటేశ్వర్లు, గురిజ రామచంద్రం, ఆర్. అంజచారి, టి. వెంకటేశ్వర్లు, నల్పరాజు రామలింగయ్య, తూము బుచ్చిరెడ్డి, పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు బి. జగన్, జిల్లా కార్యదర్శి చెల్లం పాండురంగారావు నేతృత్వంలోని కళాకారుల బృందం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రదర్శించిన చైతన్య గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ వెర్షన్ ఈనాడు శైలికి దగ్గరగా, సంక్షిప్త ఉపశీర్షికలతో, పత్రికా భాషలో, వ్యాకరణపరంగా మెరుగుపరచబడింది.

# 11వ డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**-- సీపీఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య**

11వ డివిజన్‌లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో సీపీఎం పట్టణ కార్యదర్శి కామ్రేడ్ దండెంపల్లి సత్తయ్య పాల్గొని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.

బుధవారం 11వ డివిజన్ అర్బన్ కాలని లో వార్డు సభ జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ డివిజన్‌లో నెలకొన్న తాగునీటి కొరత, పారిశుధ్య సమస్యలు, దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లోపాలు, వీధి దీపాల సమస్యలు తదితర ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కతాలగూడ మామిల్లగూడెం లో ఉన్న స్మశాన వాటికలు ఆక్రమణకు గురివుతున్నాయని అధికారులు సర్వే చేసి హద్దులు నిర్ణయించి ప్రహరీ గోడలు నిర్మాణం చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. రోడ్లు నిర్మాణం చేసిన చోట డ్రైనేజీ లేకపోవడంతో మురికి నీరు రోడ్లమీద పారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంతో పాటు, వార్డు అభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులు, ఫిర్యాదులను నమోదు చేసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ పాలకూరి సుమలత సంతోష్ గౌడ్,రిటైడ్ ఆర్మీ సభ్యులు కత్తి భాస్కర్ రెడ్డి,పజ్జూరు ప్రదిఫ్, తెలంగాణ మలి దశ ఉద్యమ కారుడు షేక్ రఫీ, అంగన్వాడీ లు ఉప్పల రమాదేవి,తంగేళ్ల సునీత, ఆర్ పి గుజ్జుల క్రాంతి,పజ్జూరు మమత, నూర్జహాన్ ,ఆశా కార్యకర్తలు సైదమ్మ, కవిత, వార్డు ప్రజలు బాలమ్మ, నర్సమ్మ, తదితరులు పాల్గొన్నారు



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు.. గుడిసెలు లేని దేవరకొండే లక్ష్యం

### రెండో విడతలో నిజమైన లబ్ధిదారులకే ప్రాధాన్యం:ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





**నల్లగొండ, జూన్ 10 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

దేవరకొండ నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతి, రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఎంపీడీవోలు, హౌసింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన పేద కుటుంబాలు ఏ కారణంతోనైనా ఎల్-3 జాబితాలో ఉన్నట్లయితే, వారి అర్హతలను పరిశీలించి ఎల్-1 జాబితాలోకి మార్చి ఇళ్లు మంజూరు చేసేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. గుడిసెలు, మిద్దెల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇచ్చి శాశ్వత గృహాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళు పూర్తిగా అర్హులైన లబ్ధిదారులకే కేటాయిస్తామని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా నిజమైన అర్హులను గుర్తించి గృహాలు మంజూరు చేయడం ద్వారా గుడిసెలు లేని దేవరకొండ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రస్తుతం 226 గుడిసెలు ఉన్నాయని, ఆ కుటుంబాలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికే నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను బేస్‌మెంట్, గోడలు, స్లాబ్ లేదా నిర్మాణ పురోగతి స్థాయిని బట్టి ఇందిరమ్మ ఇళ్ల పథకంలోకి తీసుకుని, ప్రభుత్వ ఆర్థిక సహాయం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమయ్యేలా చూస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేరుతో ఎవరైనా అధికారులు లేదా ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే సస్పెన్షన్ వంటి చర్యలు కూడా తప్పవని స్పష్టం చేశారు. మొదటి విడతలో మంజూరైన ఇళ్లకు సంబంధించి ఇంకా విడుదల కాకపోయిన బిల్లుల సమస్యలను గుర్తించి, అర్హులైన లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లుల మొత్తాలు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హౌసింగ్ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి

### జిల్లా విద్యాశాఖ అధికారికి టీఎస్‌యూటీఎఫ్ వినతి

**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి ) :**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇవ్వాలని, ఉపాధ్యాయుల వ్యక్తిగత అవసరాల కోసం చేపడుతున్న అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) నల్లగొండ జిల్లా శాఖ డిమాండ్ చేసింది.
నల్లగొండలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'బడిబాట' కార్యక్రమం విజయవంతానికి తమ సంఘం పూర్తి సహకారం అందిస్తోందన్నారు. అదే సమయంలో బడి ఈడు పిల్లలు ఉన్న ఏ ప్రాంతంలోనూ పాఠశాలలు మూతపడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో కొందరు ఉపాధ్యాయులు తాము విధులు నిర్వహించాల్సిన పాఠశాలల్లో కాకుండా, తమకు అనుకూలమైన పాఠశాలలకు డిప్యూటేషన్లు పొందేందుకు ఇప్పటికే పైరవీలు ప్రారంభించారని ఆరోపించారు. విద్యార్థుల అవసరాలను పక్కనపెట్టి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే కొందరికి డిప్యూటేషన్లు మంజూరు చేయడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు.నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న డిప్యూటేషన్ వ్యవహారం జిల్లా విద్యాశాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తోందని విమర్శించారు. పాఠశాలల అవసరాలు, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాట్లు చేపట్టాలని, వారు వేతనాలు పొందుతున్న పాఠశాలల్లోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో మిగులు ఉపాధ్యాయులను శాస్త్రీయ, పారదర్శక విధానంలో అవసరమున్న పాఠశాలలకు సర్దుబాటు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల వ్యక్తిగత ప్రయోజనాల కోసమే డిప్యూటేషన్లు కొనసాగిస్తే టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.సమావేశం అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు కు ఫెడరేషన్ ప్రతినిధులు మెమోరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి. నాగమణి, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎడ్ల సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు బి. అరుణ, నర్రా శేఖర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యురాలు జి. అరుణ, జిల్లా కార్యదర్శులు, జిల్లా కమిటీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.



# వేగం కాదు.. ప్రాణాలతో గమ్యానికి చేరుకోవడమే ముఖ్యం

### వెలిమినేడు గ్రామ సభలో డీజీపీ వి.వి. శ్రీనివాస్‌రావు, ఎస్పీ శరత్ చంద్ర పవార్ రోడ్డు భద్రతపై అవగాహన



**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, వేగంగా ప్రయాణించడం కంటే సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే ముఖ్యమని డీజీపీ (టెక్నికల్ సర్వీసెస్) వి.వి. శ్రీనివాస్‌రావు స్పష్టం చేశారు. ప్రజా పాలనా--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కూడా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు చేశారు.
ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వ్యక్తులనే కాకుండా కుటుంబాల భవిష్యత్తును కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. కుటుంబ పెద్దను ప్రమాదంలో కోల్పోతే ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితి, పిల్లల విద్య, జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన, ఓవర్‌టేకింగ్ వంటి కారణాల వల్లే అధికశాతం ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.
యువతలో అతివిశ్వాసంతో వాహనాలు నడిపే ధోరణి పెరుగుతోందని, ముఖ్యంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల మరణాల శాతం అధికంగా ఉంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించడం, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి చర్యలు ప్రాణాంతకమని హెచ్చరించారు.

**'గోల్డెన్ అవర్'లో చికిత్సే ప్రాణరక్షణ**

ప్రమాదం జరిగిన తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పేర్కొన్న డీజీపీ, ఆ సమయంలో బాధితుడిని ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు రూ. 1.50 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు దిశగా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్ర డీజీపీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ అండ్ రోడ్డు సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేసి ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు.

**ప్రమాదాల నియంత్రణలో ఫలితాలు:ఎస్పీ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ పలు చర్యలు చేపట్టిందన్నారు. వెలిమినేడు గ్రామ పరిధిలో 2023లో ప్రమాదాల కారణంగా 16 మంది మృతి చెందగా, 2024లో 13 మంది, 2025లో 9 మంది, ప్రస్తుత ఏడాదిలో ఇప్పటివరకు ఇద్దరు మాత్రమే మృతి చెందినట్లు వెల్లడించారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఇంజినీరింగ్ మార్పులు, రోడ్ల మరమ్మతులు, హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, వీధి దీపాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టడం వల్ల ప్రమాదాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రమాదాలు ఎప్పుడు, ఎలా సంభవిస్తాయో చెప్పలేమని, అందువల్ల ప్రతి ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు. తమ నిర్లక్ష్యం వల్ల ఇతరులు ఇబ్బంది పడకూడదనే బాధ్యత ప్రతి వాహనదారిలో ఉండాలని పేర్కొన్నారు.

**హెల్మెట్ వినియోగంపై గ్రామ తీర్మానం**

గ్రామ సర్పంచ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో గ్రామ ప్రజలందరూ భాగస్వాములు అవుతారని తెలిపారు. గ్రామంలో ఇకపై హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపరాదని గ్రామస్థులతో కలిసి తీర్మానం చేసినట్లు వెల్లడించారు.

**ఉచిత కంటి పరీక్షా శిబిరం**

కార్యక్రమం అనంతరం డ్రైవర్లు, గ్రామ ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని డీజీపీ, ఎస్పీ సందర్శించారు. పరీక్షలు చేయించుకున్న వారికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరుణ్‌రెడ్డి, ఎస్‌బీ సీఐ ఆదిరెడ్డి, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్‌ఐలు రవికుమార్, విష్ణు, డీటీఆర్‌బీ రిటైర్డ్ సీఐ అంజయ్య, ఇతర పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, యువత, డ్రైవర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 17న నల్గొండకు సీఎం రేవంత్.. రూ.13 వేల కోట్ల రహదారి పనులకు శ్రీకారం

### కనగల్‌లో హ్యాం రోడ్ల పనులకు శంకుస్థాపన భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ,జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ నెల 17న నల్గొండ జిల్లాలో పర్యటించనున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న రూ.13 వేల కోట్ల విలువైన హ్యాం రోడ్ల నిర్మాణ కార్యక్రమాలకు కనగల్ సమీపంలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. బుధవారం మాన్యం చెల్క ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ క్రమంలో సుమారు 6,300 కిలోమీటర్ల రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరించేందుకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే పనులు వేగవంతం కానున్నాయని వివరించారు. హ్యాం రోడ్ల ప్రాజెక్టులో తొలి ప్యాకేజీ కింద సీఆర్‌ఎఫ్ నిధులతో రూ.300 కోట్ల వ్యయంతో ధర్వేశిపురం--గుర్రంపోడు, కొండమల్లేపల్లి--డిండి మార్గాలను డబుల్ రోడ్లుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ పనులను 1,334 ప్యాకేజీలుగా విభజించి అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కనగల్ సమీపంలో తెలంగాణలోనే అతిపెద్ద బహిరంగ సభను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. శంకుస్థాపన అనంతరం ధర్వేశిపురంలోని ఎల్లమ్మ టెంపుల్ ను ముఖ్యమంత్రి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో మరో రూ.7 వేల కోట్లతో గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. డబుల్ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా రోడ్డు ప్రమాదాలు తగ్గే అవకాశం ఉందని, పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడి యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి అభిప్రాయపడ్డారు. నల్గొండతో పాటు వలిగొండ, ఆలేరు తదితర ప్రాంతాల్లో రూ.600 కోట్ల వ్యయంతో రహదారి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.125 కోట్లతో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి ఈ వారంలోనే టెండర్లు ఆహ్వానించనున్నామని వెల్లడించారు. నల్గొండ పట్టణాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు.

# 'సీట్ చోరీ'తో మీనాక్షిని అడ్డుకోవడం దుర్మార్గం

### నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్యానికి విఘాతం:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ, జూన్ 10 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**

కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ అభ్యర్థి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణ ప్రజాస్వామ్య విలువలకు విఘాతమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా విమర్శించారు. రాజకీయ కుట్రలతో ఆమెను రాజ్యసభకు దూరం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.
పార్టీ కోసం జీవితాన్ని అంకితం చేసిన మీనాక్షి నటరాజన్ నిజాయితీ, నిబద్ధతకు ప్రతీక అని మంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగత జీవితాన్ని పక్కనబెట్టి సాధారణ కార్యకర్తలా బస్సులు, రైళ్లలో ప్రయాణిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసిన నాయకురాలని కొనియాడారు. తమిళనాడుకు చెందిన ఆమె మధ్యప్రదేశ్ నుంచి లోక్‌సభ సభ్యురాలిగా ఎన్నికై ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు సాధించారని గుర్తుచేశారు. రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన సంఖ్యాబలం ఉన్నప్పటికీ, రాజకీయ కారణాలతో ఆమె నామినేషన్‌ను తిరస్కరించడం అనుమానాలకు తావిస్తోందని మంత్రి అన్నారు. గతంలో 'ఓటు చోరీ' ఆరోపణలు వినిపించినట్లే, ఇప్పుడు 'సీట్ చోరీ' జరిగిందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ పరిణామం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించిందని, అవసరమైతే న్యాయస్థానంలోనూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
మీనాక్షి నటరాజన్‌పై వస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్టీ ఇన్‌చార్జ్‌గా ఆమె సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఆమెకు పార్లమెంటరీ వ్యవహారాలపై విశేష అవగాహన ఉందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం కల్పించడంలో, పార్టీ సిద్ధాంతాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లడంలో మీనాక్షి నటరాజన్ కీలక పాత్ర పోషించారని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలను కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని, రాజ్యాంగబద్ధ సంస్థలు, న్యాయస్థానాల ద్వారా న్యాయం సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.
"నిజాయితీగా ప్రజాసేవ చేస్తున్న నాయకురాలిని రాజకీయ కుట్రలతో అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం కాదు. న్యాయం తప్పకుండా గెలుస్తుందనే విశ్వాసం మాకు ఉంది" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# చరిత్ర సృష్టించిన భారత్

## టెస్ట్ డెబ్యూ లోనే మానవ్ సుతార్ హిస్టారికల్ రికార్డ్..

ఇండియా వర్సెస్ అఫ్గానిస్తాన్ ఏకైక టెస్ట్ మ్యాచ్ సెకండ్ డే ఆటలో ఒక వండర్‌ఫుల్ సీన్ కనిపించింది. టీమిండియా యంగ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ డెబ్యూ మ్యాచ్ లోనే అద్భుతమైన ఇంపాక్ట్ చూపించాడు. న్యూ చండీగఢ్ లోని ముల్లాన్‌పూర్ స్టేడియంలో జరుగుతున్న ఈ మ్యాచ్ లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ టీ టైమ్ కంటే జస్ట్ ముందే బాల్ ను సుతార్ కు ఇచ్చాడు. క్రీజులోకి వచ్చిన ఈ 23 ఏళ్ల యంగ్ ప్లేయర్ కేవలం నాలుగు బాల్స్ లోనే తన టాలెంట్ ఏంటో ప్రూవ్ చేసుకున్నాడు.మానవ్ సుతార్ వేసిన ఫస్ట్ ఓవర్ ఫోర్త్ బాల్ కు అఫ్గాన్ ఓపెనర్ అబ్దుల్ మాలిక్ స్వీప్ షాట్ కొట్టడానికి ట్రై చేశాడు. అయితే బాల్ టాప్ ఎడ్జ్ అయి గాల్లోకి లేవగా, బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ నుంచి మొహమ్మద్ సిరాజ్ ముందుకు డైవ్ చేస్తూ ఒక షార్ప్ క్యాచ్ ను అందుకున్నాడు. ఈ వికెట్ పడగానే టీమిండియా ప్లేయర్స్ అందరూ సుతార్ ను హగ్ చేసుకుంటూ గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సాలిడ్ బ్రేక్‌థ్రూతో సుతార్ తన కెరీర్ లోనే మర్చిపోలేని మెమరబుల్ మూమెంట్ ను సొంతం చేసుకున్నాడు. ఇండియా టెస్ట్ క్రికెట్ హిస్టరీలో డెబ్యూ మ్యాచ్ లోనే ఫస్ట్ ఓవర్ లో వికెట్ తీసిన ఎనిమిదో ఇండియన్ క్రికెటర్ గా మానవ్ సుతార్ సరికొత్త రికార్డ్ క్రియేట్ చేశాడు. దాదాపు 8 దశాబ్దాల చరిత్ర ఉన్న ఈ అరుదైన క్లబ్ లో ఇంతకుముందు మొంటు బెనర్జీ (1948), మనోహర్ హార్డికర్ (1958), వామన్ కుమార్ (1961), చేతన్ శర్మ (1984), డబ్ల్యూవీ రామన్ (1988), నిలేష్ కుల్కర్ణి (1997), టిను యోహానన్ (2001) మాత్రమే ఉన్నారు. 2001 లో ఇంగ్లాండ్ పై టిను యోహానన్ ఈ ఫీట్ సాధించిన తర్వాత మళ్లీ 25 ఏళ్ల వరకు ఏ ఇండియన్ బౌలర్ కూడా ఫస్ట్ ఓవర్ లో వికెట్ తీయలేదు. ఆ రికార్డును సుతార్ ఇప్పుడు రిపీట్ చేశాడు. స్పిన్ ఆల్ రౌండర్ హర్ష్ దూబేను పక్కన పెట్టి మానవ్ సుతార్ ను టీమ్ లోకి తీసుకోవడం పర్ఫెక్ట్ డెసిషన్ అని సుతార్ నిరూపించాడు. మ్యాచ్ స్టార్ట్ కావడానికి ముందు సీనియర్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ చేతుల మీదుగా సుతార్ టెస్ట్ క్యాప్ నంబర్ 319 ను అందుకున్నాడు. 2021 లో అక్షర్ పటేల్ డెబ్యూ చేసిన తర్వాత టీమిండియా తరఫున టెస్ట్ ఫార్మాట్ లో ఎంట్రీ ఇచ్చిన ఫస్ట్ స్పెషలిస్ట్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ గా మానవ్ సుతార్ నిలిచాడు.



ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో అఫ్ఘనిస్థాన్ జట్టు చిత్తు చిత్తుగా ఓడింది. తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయిన అఫ్ఘన్.. రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ముగించింది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 564/8 పరుగులు చేయడంతో.. ఈ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టెస్టుతో డెబ్యూ చేసిన మానవ్ సుతార్ ఓవరాల్‌గా ఏడు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు. భారత్ – అఫ్ఘనిస్థాన్ మధ్య జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. మూడు రోజుల్లో ముగిసిన ఈ టెస్టులో టీమిండియా ఆధిపత్య ధోరణి ప్రదర్శించింది. ఆరంభం నుంచి ఏకపక్షంగా సాగిన ఈ టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ షిప్ 2025 – 27లో టీమిండియాకు ఈ విజయం చాలా సపోర్ట్ ఇవ్వనుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ టెస్టులో మూడో రోజు అఫ్ఘనిస్థాన్ రెండుసార్లు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 113/5తో మూడో రోజు ఆట మొదలుపెట్టిన అఫ్ఘనిస్థాన్.. మొదటి సెషన్‌లోనే 152 పరుగులకే ఆలౌట్ అయింది. ఫాలో ఆన్ ప్రారంభించిన అఫ్ఘనిస్థాన్ లంచ్ బ్రేక్‌కి ముందు ఎలాంటి వికెట్లు కోల్పోలేదు. లంచ్ బ్రేక్ తర్వాత టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ తొలి వికెట్ తీసుకోగా.. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూ కట్టించాడు. ఓపెనర్ సెడికుల్లా అటల్ క్రీజులో ఉన్నంత సేపు కొంచెం పోరాడిన అఫ్ఘనిస్థాన్ ఆ తర్వాత నుంచి కుప్పకూలింది. దాంతో మూడో రోజు ఆట మిగిలుండగానే అఫ్ఘనిస్థాన్ కేవలం 112 పరుగులకే ఆలౌట్ అయింది. అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెడికుల్లా అటల్ 42, రహ్మానుల్లా గుర్బాజ్ 24, రహ్మత్ షా 13 పరుగులు చేయగా.. మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ బాట పట్టారు. భారత బౌలర్లలో సుందర్ 4, కుల్దీప్ 3, మానవ్ సుతార్ 1, సిరాజ్ 1 వికెట్ పడగొట్టారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 127 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి డిక్లేర్ ఇచ్చింది. కేఎల్ రాహుల్ 100, శుభ్‌మన్ గిల్ 126, సాయి సుదర్శన్ 81, రిషభ్ పంత్ 81, వాషింగ్టన్ సుందర్ 52 పరుగులు చేశాడు. ఈ టెస్టుతో ఎంట్రీ ఇచ్చిన యువ స్పిన్నర్ మానవ్ సుతార్ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు, రెండో ఇన్నింగ్స్ ఒకటి ఓవరాల్‌గా ఏడు వికెట్లు పడగొట్టి రికార్డు సృష్టించాడు. 412 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అఫ్ఘానిస్థాన్ 35.5 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ సెదిఖుల్లా అటల్(80 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42), రెహ్మానుల్లా గుర్బాజ్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వాషింగ్టన్ సుందర్(3/30), కుల్దీప్ యాదవ్(4/36) అఫ్గాన్ పతనాన్ని శాసించారు. మానవ్ సుతార్‌కు ఒక వికెట్ దక్కింది. గాయంతో షరాఫుద్దిన్ అష్రఫ్ బ్యాటింగ్‌కు రాలేదు. 14 పరుగుల వ్యవధిలోనే అఫ్గాన్ చివరి 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం.భారత బౌలర్లలో మానవ్ సుతార్(6/33) 6 వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించగా.. ప్రసిధ్ కృష్ణ(3/37) మూడు వికెట్లతో సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్(1/21) ఒక వికెట్ దక్కింది. భారత్‌కు 412 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. టెస్ట్ క్రికెట్ అనుభవలేమి అఫ్గాన్ కొంపముంచింది. అఫ్గాన్ బ్యాటింగ్ వైఫల్యంతో మూడో రోజు ఆటలో రెండున్నర సెషన్ల ఆట మాత్రమే సాధ్యమైంది.

## టెస్టుల్లో అతిపెద్ద విజయం..!

టెస్ట్ క్రికెట్‌లో భారత క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన ఏకైక టెస్టులో 94 ఏళ్ల భారత క్రికెట్ చరిత్రలోనే కని వినీ ఎరుగని విజయాన్ని కైవసం చేసుకుంది. ఈ మ్యాచు ఆద్యంతం ఆధిపత్యం చలాయించిన భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. దీంతో భారత గడ్డపై టెస్టుల్లో అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచులో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. 564/8 పరుగులు చేసి ఇన్నింగ్స్ డిక్లేర్ ఇచ్చింది. అనంతరం తమకు అలవాటైన రీతిలో స్పిన్‌తో ప్రత్యర్థికి ఉచ్చు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో అఫ్ఘానిస్థాన్‌ను 152 పరుగులకు కుప్పకూల్చింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ఫాలో ఆన్ ఆడించింది. రెండో ఇన్నింగ్స్ మరింత చెలరేగిపోయిన భారత బౌలర్లు.. అఫ్ఘానిస్థాన్‌ను 112 పరుగులకే కుప్పకూల్చారు. దీంతో టీమిండియా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో విక్టరీ నమోదు చేసింది. సొంత గడ్డపై అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. తాజా ఫలితంతో టెస్ట్‌ల్లో అతిపెద్ద విజయం సాధించిన రెండో ఆసియా టీమ్‌గా టీమిండియా నిలిచింది. ఈ జాబితాలో భారత్ కంటే పాకిస్థాన్ ముందు వరుసలో ఉంది. 2002లో లాహోర్‌లో న్యూజిలాండ్‌పై పాకిస్థాన్ ఇన్నింగ్స్ ఒ 324 పరుగుల తేడాతో విక్టరీ నమోదు చేసింది. ఈ మ్యాచ్‌తో టెస్ట్ క్రికెట్ డెబ్యూ చేసిన మానవ్ సుతార్ ప్లేయర్ ఆఫ్ ది అవార్డు గెలుచుకున్నాడు. ఈ మ్యాచులో బ్యాటింగ్‌లో 28 రన్స్ చేసిన అతడు.. తొలి ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ తీశాడు. దీంతో టీమిండియా తరఫున ఆడిన తొలి మ్యాచులో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA




## పెద్దిలో మంచి పాత్రను చేశా


### జాన్వీని ట్రోల్ చేయడం తగదన్న జగపతిబాబు

'పెద్ది' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జగపతిబాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో 'అప్పలసూరి' పాత్రలో నటించిన జగపతిబాబు, 'పెద్ది' తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని పేర్కొన్నారు. మధ్యలో ఎన్నో సినిమాలు చేసినప్పటికీ, ఈ సినిమా విడుదల కోసం ప్రత్యేకంగా ఎదురుచూశానని తెలిపారు. చిత్రం విడుదల తర్వాత ఒక ప్రముఖ దర్శకుడు తనకు ఫోన్ చేసి, 'ఇంత గొప్ప పాత్ర చేసినా మీ గురించి పెద్దగా చర్చ జరగడం లేదు. ఇదే పాత్రను మరో భాష నటుడు చేసి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవని చెప్పినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో నటులకు లభించే గుర్తింపు గురించి కూడా జగపతిబాబు మాట్లాడారు. 'చాలా సందర్భాల్లో పరభాష నటులకు ఎక్కువ గౌరవం దక్కుతుంది. నేను ఇతర భాషల్లో పని చేసినప్పుడు కూడా అలాంటి ఆదరణను చూశాను.




## జీ కి దక్కిన వృషకర్మ శాటిలైట్ హక్కులు ?

తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్‌ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



## పెద్ది కలెక్షన్ల సునామీ

### 300 కోట్ల వసూళ్లకు చేరువలో వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. విడుదలైన మొదటి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా రూ.135.36 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత రెండో రోజు రూ.46.44 కోట్లు, మూడో రోజు రూ.54.90 కోట్లు రాబట్టిన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే రూ.236.7 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ఆదివారం కూడా అదే జోరు కొనసాగించిన 'పెద్ది' మొదటి వీకెండ్ ముగిసే సరికి ప్రపంచవ్యాప్తంగా రూ.292.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ, సినిమాను 'బాక్సాఫీస్ ఛాంపియన్'గా అభివర్ణించింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే వంటి కీలక మార్కెట్లలో రామ్ చరణ్‌కు ఉన్న క్రేజ్ మరోసారి ఈ వసూళ్ల ద్వారా స్పష్టమైంది. నాలుగు రోజుల్లోనే దాదాపు రూ.300 కోట్లకు చేరువైన ఈ సినిమా, వీక్‌డేస్‌లో కూడా ఇదే స్థాయిలో కలెక్షన్లు కొనసాగిస్తే త్వరలోనే రూ.500 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో నటించారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలకమైన కోచ్ పాత్రలో కనిపించగా, జగపతిబాబు 'అప్పలసూరి'గా, దివ్యేందు శర్మ మరో ముఖ్యమైన పాత్రలో నటించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434